ఏసీబీకి చిక్కిన శామీర్‌పేట తాసీల్దార్

- 10 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన సత్యనారాయణ
- తాసీల్దార్, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు
- భూమి రికార్డులు, పాస్‌పుస్తకాల కోసం రూ.30 లక్షలకు బేరం

10 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన తాసీల్దార్ సత్యనారాయణ, డ్రైవర్ బద్రి

శామీర్‌పేట/రాంనగర్, ఫిబ్రవరి 13: పది లక్షలు లంచం తీసుకుంటూ శామీర్‌పేట తాసీల్దార్ తోడేటి సత్యనారాయణ మంగళవారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. అధికారుల వివరాల ప్రకారం.. ఏపీలోని గుంటూరు జిల్లా నిడుబ్రోలు మున్సిపాలిటీకి చెందిన మువ్వ రామశేషగిరిరావు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం లాల్‌గడి మలక్‌పేట గ్రామంలోని సర్వే నెంబర్ 129 నుంచి 137 వరకు 29 ఎకరాల భూమిని 2006లో కొనుగోలు చేశారు. ఆ భూమికి 2013లో పాస్‌బుక్స్ వచ్చాయి. కానీ, కొత్త పాస్‌బుక్, రికార్డుల నిర్వహణ కోసం ధరణిలో ఆర్జి పెట్టుకున్న శేషగిరిరావు తాసీల్దార్‌ను ఆశ్రయించారు. రికార్డు విషయమై తాసీల్దార్ సత్యనారాయణతో శేషగిరిరావుకు రూ.30 లక్షలకు బేరం కుదిరింది. తొలుత తాసీల్దార్‌కు నగరంలోని ఓ హోటల్‌లో రూ.10 లక్షలను కొన్ని నెలల క్రితం శేషగిరిరావు ఇచ్చారు. షూరిటీ కోసం రూ.20 లక్షల చెక్కును తాసీల్దార్‌కు అందజేశారు. అయినా పని జరుగకపోవడంతో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మంగళవారం తాసీల్దార్ కార్యాలయానికి శేషగిరిరావు రూ.10 లక్షలు తీసుకుని వచ్చారు. సార్.. డబ్బులు తెచ్చాను! అని చెప్పగానే తన డ్రైవర్‌కు ఇవ్వమని తాసీల్దార్ సూచించాడు. డ్రైవర్‌కు నగదు అందగానే డబ్బులు ఇచ్చాడు సార్ అని కన్ఫామ్ చేసుకున్నాడు. ఈ తంతును గమనిస్తూ ఆధారాలు సేకరిస్తున్న ఏసీబీ అధికారులు తాసీల్దార్ సత్యనారాయణ తోపాటు డ్రైవర్ బద్రిని అదుపులోకి తీసుకున్నారు. నగదుతోపాటు కార్యాలయంలోని రికార్డులు, కారులో నుంచి రూ.20 లక్షల చెక్కు, రెండు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. తాసీల్దార్ కార్యాలయంతోపాటు ఆయన ఇంటి వద్ద, స్వగ్రామం కరీంనగర్‌లోని హిందూపురి కాలనీలోని అతడి నివాసం, బంధువుల నివాసాల్లో ఏక కాలంలో దాడులు చేపట్టారు. పలు డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూర్ ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న తాసీల్దార్ భార్య రేణుకను కూడా విచారించారు. దాడుల్లో ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీఖాన్, ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జున్, సురేందర్‌భట్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉమ్మడి రాజధాని ఉండాల్సిందే..

- హైదరాబాద్‌ను మరికొంత కాలం రాజధానిగా కొనసాగించాలి
- వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి కొత్త ప్రతిపాదన
- వైసీపీ, ఏపీ నేతల్లోనే భిన్నాభిప్రాయాలు
- ఉమ్మడి రాజధాని అవసరం లేదు: వైసీపీ నేత కృష్ణమూర్తి
- సుబ్బారెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం: వేముల

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరాన్ని మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఏపీలోని అధికార వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఏపీకి ఇప్పటికీ శాశ్వత రాజధాని లేనందున హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన జరిగి జూన్ 2వ తేదీతో పదేండ్లు పూర్తవుతుంది. విభజన చట్టం ప్రకారం పదేండ్ల వరకు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలి. ఈ సమయంలో వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా, వివాదాస్పదంగా మారాయి. రాజ్యసభ ఎన్నికలకు వైసీపీ తరపున నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ఏపీలో ప్రస్తుతం రాజధాని నిర్మించే పరిస్థితి లేదు. హైదరాబాద్‌ను మరికొంత కాలం ఉమ్మడి రాజధానిగా ఉంచాలి. ఎన్నికల తర్వాత సీఎం జగన్, పార్టీ నాయకత్వం దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాజధాని కట్టే అవకాశం ఉన్నా ఐదేండ్లు తాత్కాలిక రాజధాని పేరుతో టీడీపీ కాలయాపన చేసింది. విభజన హామీలపై రాజ్యసభలో ఒత్తిడి తెస్తాం. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతాం. ఈ విషయాన్ని రాజ్యసభలో ప్రస్తావిస్తాం. రాజధాని నిర్మించే ఆర్థిక వనరులు లేక విశాఖను రాజధానిగా ఏర్పాటుచేస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యాయి. విశాఖ రాజధాని కార్యసాధన పూర్తయ్యేవరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉండాలనేది మా ఆలోచన' అని పేర్కొన్నారు.

రాజకీయ ఎత్తుగడే!

వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యలపై ఏపీ, తెలంగాణలోని అధికార, ప్రతిపక్ష నేతలు భిన్నంగా స్పందిస్తున్నారు. సుబ్బారెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, వైసీపీ పార్టీ అభిప్రాయం కాదని ఏపీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. అయితే, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను ఇంకొన్నేండ్లు కొనసాగించాలన్న ప్రతిపాదన మంచిదేనని అభిప్రాయపడ్డారు. అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను కొనసాగించడం సరికాదని తెలిపారు. ఐదేండ్లు కండ్లు మూసుకుని ఇప్పుడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు పెంచాలనడం ప్రజలను మోసం చేయడమేనని టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు విమర్శించారు. అమరావతిని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సుబ్బారెడ్డి ప్రతిపాదన సరికాదని తెలంగాణ బీజేపీ నేత, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎవరి పరిపాలన వారు సాగిస్తున్నారని గుర్తుచేశారు. హైదరాబాద్ జోలికి వస్తే ఊరుకోబోమని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెచ్చరించారు. ఏపీలో త్వరలో జరుగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోసమే వైసీపీ ఈ ప్రతిపాదన ముందుకు తెచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. వైసీపీ సెంటిమెంట్ రాజకీయాలు తెరమీదకి తెస్తున్నదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో జగన్, కేసీఆర్ లబ్ధి కోసమే సెంటిమెంట్ రాజేస్తున్నారని ఆరోపించారు. పదేండ్లలో ఏపీలో రాజధాని ఏర్పాటు చేసుకోవడంలో అక్కడి రెండు ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.

తిరుపతిని రాజధాని చేయాలి

ఏపీలో ఇప్పటికే మూడు రాజధానుల చుట్టూ రాజకీయం తిరుగుతుండగా, ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇప్పుడు తిరుపతిని రాజధాని చేయాలని ప్రతిపాదన తెరపైకి తెచ్చింది. 1953 లోనే తిరుపతి ఏపీ రాజధాని కావాల్సి ఉన్నదని ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. బ్రహ్మంగారి కాలజ్ఞానం తిరుపతిని రాజధాని చేస్తుందన్న నమ్మకం ఉన్నదని తెలిపారు. రాజధాని అయ్యేందుకు తిరుపతికి అన్ని అర్హతలున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని అన్ని సమస్యలను పరిష్కరించేదాకా హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని రాయలసీమ రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ పురుషోత్తంరెడ్డి డిమాండ్ చేశారు.

వైసీపీ నేతల వాదన హాస్యాస్పదం: వేముల

హైదరాబాద్‌ను మరికొంతకాలం ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలన్న వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి వాదనను బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తిరస్కరించారు. వైసీపీ నేతల డిమాండ్ హాస్యాస్పదంగా ఉన్నదని కొట్టిపారేశారు. సుబ్బారెడ్డి వ్యాఖ్యలు విభజన చట్టానికే విరుద్ధమని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఆ నాయకుల నుంచి ఈ మాటలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మాట్లాడుతున్నారంటే అందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరే కారణమని విమర్శించారు. తెలంగాణకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చూస్తూ ఊర్కోరని స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి అనే తాము కోరుకుంటున్నామని, ఏపీ రాష్ట్రాన్ని మంచిగా పాలించుకుంటూ అభివృద్ధి చెందండి.. కానీ మీ రాజకీయాల కోసం తెలంగాణ జోలికి రావొద్దు అని సూచించారు.

ఆర్టీసీ జేడీగా అపూర్వరావు బాధ్యతలు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (నమస్తే తెలంగాణ): టీఎస్ఆర్టీసీ నూతన జాయింట్ డైరెక్టర్‌గా కే అపూర్వరావు బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్‌భవన్‌లోని తన చాంబర్‌లో ఆమె మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సీఐడీ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెను ఆర్టీసీ జేడీగా ప్రభుత్వం సోమవారం నియమించింది. హైదరాబాద్‌కు చెందిన ఆమె.. 2014 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. వనపర్తి, గద్వాల, నల్లగొండ జిల్లాలకు గతంలో ఎస్పీగా పనిచేశారు. టీఎస్ఆర్టీసీకి జాయింట్ డైరెక్టర్‌గా ఒక మహిళా ఐపీఎస్ నియమితులవడం ఇదే తొలిసారి. బాధ్యతలు స్వీకరించిన అపూర్వరావుకు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్, ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

భారత ప్రభుత్వము, కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ
ప్రధాన కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం
తెలంగాణ సర్కిల్, కమాండ్ హుడా, టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ కాంపౌండ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500080

పత్రికా ప్రకటన

టెలికాంట్రాక్ట్, తెలంగాణ సర్కిల్ వారి '4వ త్రైమాసిక పింఛను అదాలత్ 2023-24'

సర్కిలంతటా, తెలంగాణ సర్కిల్ లో గల వివిధ టెలికాంలలో పింఛనుదారుల అదాలత్ 2023-24 ది 14-03-2024 (గురువారం) ఉ.11.00 నుండి 13.00 వరకు GMTD కార్యాలయం, BSNL, సర్కిలంతటా మండల కార్యాలయాలు, రాష్ట్రం, టెలికాం శాఖ మరియు ఇతర పింఛనుదారులు తమ పింఛను మరియు తత్సంబంధిత సమస్యలపై చర్చించడానికి ఖైరతాబాద్‌లోని కార్యాలయం (ఎ) 29-02-2024 (గురువారం) లోపు ఎడ్రెస్ 'అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్స్), డిస్ట్రిక్ట్ మేనేజర్, బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, ఖైరతాబాద్, తెలంగాణ సర్కిల్, టెలిఫోన్ ఎక్స్‌చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఖైరతాబాద్, హైదరాబాద్-500080'కు లేదా ఈ-మెయిల్ ద్వారా aopen.ts-dot@bsnl.co.in లకు పంపించవలసిందిగా, ఈ తరహా అదాలత్‌లు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో కూడా నిర్వహించబడుతున్నాయి. అనేకులు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలో పింఛను సమస్యలపై ఫిర్యాదులు చేస్తూ ఉన్నారు. అటువంటి ఫిర్యాదులు కూడా ఈ అదాలత్‌లో పరిష్కరించబడతాయి.

పింఛన్ విభాగం ద్వారా అర్హతలను పంపించే పెండలుదారులు తమ అర్హత రుజువు మీద '4వ త్రైమాసిక పెండలు అదాలత్ 2023-24' మరియు సంబంధిత వివరాలను ఫోను నంబరుతో పాటుగా స్పష్టంగా రాయాలి. రుజువు పెండలు అర్హతలు లేని ఫిర్యాదులు పరిష్కరించబడవు.

పింఛన్ విభాగం ద్వారా అర్హతలను పంపించే పెండలుదారులు తమ అర్హత రుజువు మీద '4వ త్రైమాసిక పెండలు అదాలత్ 2023-24' మరియు సంబంధిత వివరాలను ఫోను నంబరుతో పాటుగా స్పష్టంగా రాయాలి. రుజువు పెండలు అర్హతలు లేని ఫిర్యాదులు పరిష్కరించబడవు.

సంయుక్త డైరెక్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ (పబ్లిక్),
ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ (పబ్లిక్) కార్యాలయం,
తెలంగాణ సర్కిల్, కమాండ్ హుడా, హైదరాబాద్-500080

తేదీ: 12.02.2024

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ముంబై హెడ్‌క్వార్టర్స్, సాధారణ ప్రకటనలతో పాటుగా మా బ్రాంచ్‌లలో కూడా ఈ వేలం ప్రకటన ఇవ్వడం జరుగుతుంది. ప్రత్యేకంగా ముంబై క్లయింట్‌లకు ఇవ్వడం లేదు. ఇది ఇప్పటికే ఉన్న ఖాతాదారులు, ఇతర ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది. ఇది ఎవరైనా వేలంలో పాల్గొనవచ్చు. ఇది ఎవరైనా వేలంలో పాల్గొనడానికి ఎలిజిబిలిటీ (అర్హత) ప్రమాణాలు ఇందులో ఉన్నాయి